News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :147 | ఖమ్మం | ఆదివారం, జూలై 5, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## అభివృద్ధి కార్యాక్రమాల్లో వేగం పెంచాలి

క్యూర్ పరిధిలో అర్బన్ హౌసింగ్‌కు అత్యంత ప్రాధాన్యత

రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలకు ఆధునిక శాశ్వత భవనాలు

ప్రభుత్వ ప్రాధాన్యతల అమలులో సమన్వయంతో పనిచేయాలి

అధికార యంత్రాంగానికి మంత్రి పొంగులేటి దిశానిర్దేశం



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో వేగం పెంచాలని, ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. క్యూర్ పరిధిలో అఫర్డబుల్ ఎల్ఐజి అర్బన్ హౌసింగ్ స్కీమ్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణంపై శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో

వివరాలు 2లో..

## అయోధ్య విరాళాల చోరీతో దిద్దుబాటు చర్యలు

ఇకనుంచి లెక్కింపులో కఠిన నిబంధనలు

లెక్కింపు సిబ్బందికి సెల్‌ఫోన్ల నిషేధం

జేబులు లేని దుస్తులు వేసుకునేలా ఆదేశాలు

నిరంతరం సిసి టివిల పర్యవేక్షణలో నేలపై లెక్కింపు



అయోధ్య రామ మందిరంలో విరాళాల చోరీపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ విరాళాల లెక్కింపు వ్యవస్థలో కఠిన నిబంధనలు అమలు చేయాలని నిర్ణయించింది. విరాళాల లెక్కింపు వ్యవస్థలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కఠిన నిబంధనలను అమల్లోకి తెచ్చింది. విరాళాలు లెక్కించే సమయంలో సిబ్బంది మొబైల్ ఫోన్లు, కెమెరాలు, బ్యాగులు, ఇతర వ్యక్తిగత వస్తువులు ఉపయోగించడంపై పూర్తి స్థాయిలో నిషేధం విధించింది. టేబుళ్లు, కుర్చీల దగ్గర

వివరాలు 2లో..

## బద్రీనాథ్ ఆలయంలో ఆర్థిక అవకతవకలు

అవకతవకలపై భైరవ సేన సంస్థ ఆరోపణలు

అంతర్గత విచారణకు ఆదేశించిన ఆలయ కమిటీ

అయోధ్య రామ మందిరంలో విరాళాల దుర్వినియోగం ఆరోపణలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తాజాగా బద్రీనాథ్ ధామ్‌లోనూ ఇలాంటి పుకార్లు జోరందుకున్నాయి. ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన బద్రీనాథ్–కేదార్‌నాథ్ ఆలయ కమిటీ అంతర్గత విచారణకు ఆదేశించింది. ఈ మేరకు బీకేటీసీ ప్రెసిడెంట్ హేమంత్ ద్వివేది మాట్లాడుతూ.. 'నిధుల దుర్వినియోగం జరిగిందంటూ సామాజిక మాధ్యమాల్లో ఆరోపణలు వెల్లువెత్తున్నందున విచారణ కమిటీ

వివరాలు 2లో..

## కవితకు ఎన్నికల సంఘం షాక్

టీఆర్ఎస్ పార్టీ పేరు మార్చుకోవాలని నోటీస్

అలాంటి ప్రసక్తి లేదంటూ స్పష్టం చేసిన కవిత

అవసరమైతే సుప్రీంను ఆశ్రయిస్తామని వెల్లడి



కల్వకుంట్ల కవిత స్థాపించిన 'తెలంగాణ రక్షణ సేన' టీఆర్ఎస్ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. కవిత కొత్త పార్టీ పేరును మార్చాలంటూ ఈసీ ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ రక్షణ సేన పేరుపై ప్రజల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయని ఎలక్షన్ కమిషన్ పేర్కొంది. 15 రోజుల్లో మూడు ప్రత్యామ్నాయ పేర్లు సమర్పించాలని ఆదేశించింది. లేని పక్షంలో దరఖాస్తును మూసివేస్తామని

వివరాలు 2లో..

## యుద్ధం వేళ ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం

- ఇంధనంపై ప్రజలను భయపెట్టే యత్నాలు జరిగాయి
- అయితే సమర్ధంగా సవాళ్లను అధిగమంచగలిగాం
- రాజస్థాన్‌లో గ్రీన్ రిఫైనరీని ప్రారంభించిన ప్రధాని మోడీ



పశ్చిమాసియా సంక్షోభం వేళ దేశంలో ఇంధన సంక్షోభాన్ని విజయవంతం ఎదుర్కొన్నట్లు ప్రధాని మోడీ అన్నారు. ప్రజలను భయపెట్టే ప్రయత్నాలు జరిగాయి. రాజకీయాలు చేశారు. కానీ వారి కుట్రలు ఫలించలేదు. కొన్ని చిన్న చిన్న ఇబ్బందులు తప్ప దేశంలో ఎక్కడా ఇంధన సరఫరా ఆగలేదని అన్నారు. శనివారం రాజస్థాన్‌లోని బాలోత్రా జిల్లా పచ్‌పద్రాలో దేశంలోని తొలి గ్రీన్‌ఫీల్డ్ సమగ్ర రిఫైనరీ–పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను మోడీ ప్రారంభించారు. సుమారు రూ.1.06 లక్షల కోట్ల విలువైన పెట్రోకెమికల్స్, రైల్వేలు, రహదారులు, మెట్రో, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ ప్రసార ప్రాజెక్టులకు

వివరాలు 2లో..



## మిడ్జిల్‌లో నాటిన మొక్క.. మహావృక్షమైంది

పేదలకు సేవచేసే భాగ్యం దక్కడం అదృష్టం

పాలమూరు నుంచి ఎందరో మహానుభావులు వచ్చారు

పాలమూరు బిడ్డలు పార పట్టగలరు.. పాలన చేయగలరు

మిడ్జిల్ నన్ను భుజానికెత్తుకుని ఆదరించింది

మిడ్జిల్ మండల అభివృద్ధి బాధ్యత ఇక భట్టిదే

బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారు

ఆ కుటుంబాలకు వేల ఎకరాలు, ఫామ్‌హౌజ్‌లు ఎలావచ్చాయి

మిడ్జిల్ రాజకీయ కృతజ్ఞతా సభలో సీఎం రేవంత్ రెడ్డి

ఆనాడు మిడ్జిల్ మండల ప్రజలు నాటిన మొక్క ఇవాళ మహా వృక్షమై, ప్రజలకు చేవ చేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తొలిసారిగా 2006 జులై 4న మిడ్జిల్ ప్రజలు ఆశీర్వదించారని గుర్తు చేసుకున్నారు. 20 ఏళ్ల రాజకీయ జీవితం పూర్తయిన సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా మిడ్జిల్‌లో నిర్వహించిన కృతజ్ఞత సభలో సీఎం మాట్లాడారు. తన రాజకీయ ప్రయాణంలో కీలకమైన మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మిడ్జిల్, కల్వకుర్తి ప్రాంతాలకు గతంలోనూ గొప్ప గొప్ప నాయకులు ఉండేవారు. హైదరాబాద్ రాష్ట్రానికి తొలి సీఎంగా చేసిన బూర్గుల రామకృష్ణారావు మహబూబ్ నగర్ బిడ్డే. ఎంపీగా, కేంద్రమంత్రిగా దేశానికి సేవలందించిన జైపాల్‌రెడ్డి ఈ జిల్లా బిడ్డే. 2006లో జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన నన్ను ఇక్కడి ప్రజలు అక్కున చేర్చుకున్నారు. నాది ఈ నియోజకవర్గం కాకపోయినా.. నమ్మకంతో గెలిపించారు. మీరు నాపై పెట్టిన నమ్మకమే.. ఇవాళ నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిందని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు మండలాలు 2006లో డార్క్ మండలాలుగా ఉండేవి.

వివరాలు 2లో..

## ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకుంటా

20 ఏళ్ల రాజకీయ ప్రస్థానంపై రేవత్ భావోద్వేగ పోస్ట్

ఇరవై ఏళ్ల రాజకీయ ప్రస్థానం తన జీవితంలో ప్రత్యేక అధ్యాయమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తన రెండు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం గురించి ఎక్స్‌లో భావోద్వేగ పోస్ట్ చేశారు. ఈ 20వసంతాల ప్రయాణం ఎన్నో విజయాలు, మరెన్నో సవాళ్లు... ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం...అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలతోనే తన అనుబంధాన్ని కొనసాగించినట్లు తెలిపారు. మిడ్జిల్‌లో సాధారణ రాజకీయ కార్యకర్తగా ప్రారంభమైన తన

వివరాలు 2లో..



## జూలై 20నుంచి సమావేశాలు

పార్లమెంట్ వర్షాకాల షెడ్యూల్ ఖరారు

ఎక్స్ వేదికగా వెల్లడించిన కేంద్రమంత్రి రిజిజు



పార్లమెంట్ వర్షాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారయ్యింది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సోషల్ మీడియా ఎక్స్‌లో పేర్కొన్నారు. జూలై 20 నుంచి ఆగస్టు 13 వరకు సమావేశాలు జరగనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సిఫారసు మేరకు పార్లమెంట్ 2026 వర్షాకాల సమావేశాలను నిర్వహించేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. దేశ ప్రాధాన్యత కలిగిన

వివరాలు 2లో..

## మమతా బెనర్జీకి మరో ఎదురుదెబ్బ

పార్టీ రాష్ట్ర అధ్యక్షపదవికి చంద్రిమా రాజీనామా



తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే పార్టీకి చెందిన కీలక నేతలు పెద్ద సంఖ్యలో రాజీనామాలు చేశారు. మరి కొందరు రెబల్స్‌గా మారి పార్టీని సొంతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి సమయంలో మమతకు ఊహించని షాక్ తగిలింది. సీనియర్ నేత చంద్రిమా భట్టాచార్య టీఎంసీ పార్టీ రాష్ట్ర ప్రెసిడెంట్

వివరాలు 2లో..



# 'అబ్దాలీ' గా దంచేశాడుగా..

యంగ్ హీరో విరాట్ కర్ణ ప్రధాన పాత్రలో, దర్శకుడు అభిషేక్ నామా తెరకెక్కించిన డివైన్ మైథలాజికల్ థ్రిల్లర్ 'నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్' జూలై 3న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకొచ్చింది. సనాతన ధర్మం, పురాతన ఆలయాల రహస్యాలు, భారీ విజువల్ ఎఫెక్ట్స్‌తో రూపొందిన చిత్రం ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకుంటోంది. ముఖ్యంగా సినిమాలోని విజువల్స్‌తోపాటు విలన్ పాత్రలో నటించిన రిషబ్ సాహ్నీ నటన ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. సినిమాలో 'అబ్దాలీ' పాత్రలో కనిపించిన రిషబ్ సాహ్నీ తన పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తున్నాడు. ప్రతి సన్నివేశంలోనూ తన కళ్లలో కనిపించే తీవ్రత, బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీతో ఒక భయానక ప్రతినాయకుడిగా ఆకట్టుకున్నాడు. తెరపై ఆయన కనిపించిన ప్రతిసారీ కథలో ఉత్కంఠ మరింత పెరిగిందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. సోషల్ మీడియాలో కూడా రిషబ్ నటనపై ప్రశంసల వర్షం కురుస్తోంది. అబ్దాలీ ఎంట్రీతో థియేటర్‌లో వాతావరణమే మారిపోయింది.. హీరోతో సమానంగా విలన్ పాత్రకు బలం తీసుకొచ్చాడు.. రిషబ్ సాహ్నీ కెరీర్‌లో ఇదే బెస్ట్ పెర్ఫార్మెన్స్ అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. 'నాగబంధం' కథ శ్రీరంగపురంలోని ఓ పురాతన ఆలయాన్ని కేంద్రంగా సాగుతుంది. అక్కడ దాగి ఉన్న బ్రహ్మకమలం, మహాశక్తివంతమైన 'నాగబంధం' గ్రంథాన్ని సొంతం చేసుకుని అమరత్వం పొందాలని ప్రయత్నించే దుష్టశక్తుల కుట్ర చుట్టూ కథ తిరుగుతుంది. ఈ ప్రమాదాన్ని అడ్డుకునేందుకు రంగంలోకి దిగిన యువకుడు 'రుద్ర' చేసే సాహసయాత్ర ప్రేక్షకులకు థ్రిల్లింగ్ అనుభూతిని అందిస్తుంది. ప్రస్తుతం 'నాగబంధం'లో రిషబ్ సాహ్నీ నటన సోషల్ మీడియాలో విస్తృత చర్చకు దారి తీస్తోంది.

## హాట్ స్పాట్!







# మళ్లీ కొత్త ప్రేమ్ కహానీతో..

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఎన్నో విలక్షణమైన, విజయవంతమైన చిత్రాలను అందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ 'ఈవీవీ సినిమాస్' తాజాగా తమ కొత్త ప్రాజెక్ట్‌ను ప్రకటించింది. ఈవీవీ సినిమాస్ ప్రొడక్షన్ నెం. 10గా, అలాగే ఎన్‌వీఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం. 1గా సంయుక్తంగా నిర్మిస్తున్న నూతన చిత్రం శనివారం అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. హర్ష్ రోషన్, ప్రియాంక ఆచార్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రం ఒక నిజ జీవిత సంఘటన ఆధారంగా తెరకెక్కనుంది. ఇంటెన్స్ లవ్ డ్రామా నేపథ్యంలో సాగే ఈ చిత్రం ప్రేక్షకులకు ఒక సరికొత్త అనుభూతిని ఇస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేసింది. పూజా కార్యక్రమానికి నటుడు ఈవీవీ ఆర్యన్ రాజేష్, ఎన్‌వీ కృష్ణారెడ్డితోపాటు పలువురు సినీ ప్రముఖులు హాజరై చిత్ర యూనిట్‌కు బెస్ట్ విషెస్ తెలిపారు. చిత్రానికి అరుణ్ బాల్, శ్రీరంజని, వినీల్, జిజు సన్నీ తదితర సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు.

# అందుకు.. థాంక్యూ అనిల్!

తెలుగు నేలకి చెంది కోలీవుడ్‌లో సెటిలైన కొంతమంది నటుల్లో ప్రముఖ కమెడియన్ శ్రీమాన్ కూడా ఒకరు. తమిళంలో ఎన్నో సినిమాలు కమెడియన్‌గా చేశారు. తాను నటించిన ఎన్ని సినిమాలు తెలుగులో డబ్బింగ్ అయినా తానే స్వయంగా డబ్బింగ్ చెప్పుకొని తాను ఎప్పటికీ తెలుగువాడినే అని చెప్పిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి. అయితే ఇన్నేళ్ల తన సినీ కెరీర్‌లో ఇప్పటికొచ్చి ఒక్క తెలుగు సినిమాలో కూడా తాను కనిపించలేదు. ఇది ఒకింత ఆశ్చర్యకరం కాగా దానిని బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనీల్ రావిపూడి తీర్చేసారని శ్రీమాన్ తనకి స్పెషల్ థాంక్స్ తెలిపారు. మీడియాలో ఓ వీడియో సహా అనీల్‌తో కొన్ని ఫోటోలు షేర్ చేసుకొని తన మాతృభాష తెలుగులో మొదటి సినిమా చేసినందుకు ఎంతో ఆనందంగా ఉందని, నన్ను నేనే ఒకసారి తెలుగు సినిమాలో నటిస్తున్నానా? అని గిచ్చుకున్నాను అని ఆ అవకాశం కల్పించిన అనీల్ రావిపూడికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని కాంచన నటుడు తెలిపారు. ఇప్పుడు వెంకీ మామ, కళ్యాణ్ రామ్ కాంబినేషన్‌లో అనీల్ రావిపూడి సాలిడ్ ఎంటర్టైనర్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో శ్రీమాన్ నటిస్తున్నారు. ఆల్రెడీ మొదటి షెడ్యూల్‌ని కూడా పూర్తి చేసుకున్నట్టు తాను తెలిపారు. ఈ సినిమా ఫుల్ ఎంటర్టైనర్‌గా ఉండబోతుంది అని ప్రామిస్ చేశారు. ఇక ఈ చిత్రానికి జీవి ప్రకాష్ సంగీతం అందిస్తుండగా కీర్తిసురేష్, కృతిశెట్టి హీరోయిన్లు. అలాగే షైన్ స్క్రీన్, జీ స్టూడియోస్ వారు నిర్మిస్తున్నారు.






# డ్రీమ్ థియేటర్‌కు వెల్కమ్

"అమ్మా.. ఇతను ఎవరు?" అంటూ ఓ పిల్లాడు తన తల్లిని అడుగుతున్నాడు. 'ఒక కథకు ఏం అవసరం.. కచ్చితంగా అందులో ఒక కథానాయకుడు ఉండాలి కదా!.. ఈయనే ఆ హీరో' అని సమాధానమిచ్చింది తల్లి. ఇంతకీ ఆ హీరో కథేంటి అనేది తెలుసుకోవాలంటే '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ సినిమా చూడాల్సిందే. కన్నడ హీరో శివరాజ్‌కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రమిది. ప్రియాంక మోహన్ కథానాయిక. 'సప్తసాగరాలు దాటి' ఫేమ్ హేమంత్ ఎం రావు తెరకెక్కిస్తున్నారు. తాజాగా చిత్ర టీజర్‌ను ఇన్‌స్టా వేదికగా పంచుకుంది ప్రియాంక. "ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ ప్రపంచానికి స్వాగతం" అనే వ్యాఖ్యను జోడించింది. 1970 నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నట్టు తెలుస్తోంది. డాలీ ధనుంజయ కీలక పాత్ర పోషిస్తున్న చిత్రాన్ని వైశాఖ్ గౌడ నిర్మిస్తున్నారు.

# జాంబికి జోడీ శనయా

'హను-మాన్', 'మిరాయ్' చిత్ర విజయాలతో జోరుమీదున్నాడు యువ హీరో తేజ సజ్జా. ప్రస్తుతం 'జాంబిరెడ్డి-2' కోసం రంగంలోకి దిగిన సంగతి తెలిసిందే. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాని సుపర్ణ్ వర్మ తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ప్రాజెక్టుకు సంబంధించి ఆసక్తికర విషయం తెలిసింది. ఇందులో తేజకు జోడీగా బాలీవుడ్ భామ శనయా కపూర్ నటిస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే ఆమె సెట్లోకి అడుగు పెట్టిందని.. ప్రస్తుతం తేజ -శనయాలపై కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారని తెలిసింది. సినిమాకి దర్శకుడు ప్రశాంత్ వర్మ కథ అందిస్తుండగా.. ఎస్‌జే సూర్య ముఖ్య పాత్ర పోషిస్తున్నట్టు తెలుస్తోంది. తేజ ప్రస్తుతం పీపుల్ మీడియా సంస్థలోనే 'మిరాయ్-2' సినిమాని చేస్తున్నారు. ఈ రెండు చిత్రాలు వచ్చే ఏడాది తెరపైకి వచ్చే అవకాశముంది.





# ఓటీటీకి వచ్చేస్తున్నాడు!

రామ్‌చరణ్ ప్రధాన పాత్రలో బుచ్చిబాబు దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'పెద్ది'. ఇటీవల విడుదలైన సినిమా హిట్‌టాక్‌ను సొంతం చేసుకుంది. తాజాగా ఈ స్పోర్ట్స్ డ్రామాకు ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. జులై 9నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. కొన్ని రోజులుగా దీని స్ట్రీమింగ్ వివరాలపై వార్తలు వచ్చినప్పటికీ.. తాజాగా నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా వివరాలు పంచుకుంది. తెలుగుతోపాటు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఇది అందుబాటులోకి రానున్నట్లు తెలిపింది.

కథేంటంటే.. విజయనగరం జిల్లాలోని కొండ కింద ఊరు అది. వందల మంది జీవనం సాగిస్తున్నా.. ప్రభుత్వ రికార్డుల్లో ఊరికి గుర్తింపు ఉండదు. అందుకే ఆ ఊరు అన్నా, అక్కడినుంచి వచ్చిన మనుషులన్నా అందరికీ చిన్న చూపు. ఆ ఊళ్లో పుట్టి పెరిగిన వాడే పెద్ది. రోజూ విజయనగరం వెళ్లి కూలి పనులు చేస్తాడు. పేరుకి కూలీ అయినా క్రికెట్‌లో మాత్రం రాటుదేలిన ఆటగాడు. అందుకే విజయనగరం, బొబ్బిలి క్రికెట్ జట్లు వేలంలో పెద్దిని కొనేందుకు పోటీపడుతుంటాయి. ఆరు బంతులకు ఆరు సిక్సర్లు కొట్టగలిగిన మొనగాడైన పెద్దిని అంతా ఆట కూలీ అని పిలుస్తుంటారు. అలాంటి పెద్ది క్రికెట్‌ని వదిలి కుస్తీ క్రీడాకారుడిగా ఎందుకు మారాల్సి వచ్చింది? ఈ కథలో అచ్చియమ్మ (జాన్వీ కపూర్) ఎవరు? తన గ్రామం కోసం పెద్ది ఏం చేశాడు? అన్నదే సినిమా కథ.

# సెన్సార్‌లో చిక్కుకున్న మాతృభూమి

బాలీవుడ్ అగ్ర నటుడు సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'మాతృభూమి'. ప్రకటించిన నాటినుంచే వార్తల్లో నిలిచిన సినిమా మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఆగస్టులో దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్రబృందం భావించగా.. ఇప్పుడు కొత్త సమస్య ఎదురైంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డ్ క్లియరెన్స్ సర్టిఫికెట్‌ను ప్రస్తుతానికి హోల్డ్‌లో పెట్టినట్టు సమాచారం. ఈ ఏడాది ఏప్రిల్లోనే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన 'మాతృభూమి' కొన్ని కారణాలవల్ల వాయిదా పడింది. తాజాగా సెన్సార్ బోర్డునుంచి ఎదురైన ఈ అడ్డంకితో సినిమా విడుదల మరింత ఆలస్యమయ్యేలా కనిపిస్తోంది. ఇందులో 'చైనా' అనే పదాన్ని ఉపయోగించవద్దని గతంలో బోర్డు సూచించడంతో కొన్ని సీన్లను రీషూట్ చేసినట్టు కూడా వార్తలు వచ్చాయి. రీషూట్ తర్వాత కూడా సర్టిఫికెట్‌ను హోల్డ్‌లో పెట్టడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఇప్పటి వరకూ చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రాలేదు. తాజా పరిణామాల నేపథ్యంలో త్వరలోనే మేకర్స్ కొత్త విడుదల తేదీని ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. భారత్-చైనా మధ్య 2020లో జరిగిన గల్వాన్ ఘర్షణల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించిన సంగతి తెలిసిందే. తొలుత దీనికి 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' అని టైటిల్ ఖరారు చేశారు. తర్వాత దాన్ని 'మాతృభూమి'గా మారుస్తున్నట్టు చిత్రబృందం ప్రకటించింది. మరోవైపు, భారత రక్షణ మంత్రిత్వశాఖ సూచనల మేరకు దర్శకుడు అపూర్వ లఖియా ఈ ప్రాజెక్టులో భారీస్థాయిలో మార్పులు చేసినట్టు గతంలో వార్తలు వచ్చాయి. అందులో భాగంగానే దాదాపు 40శాతం సినిమాను రీషూట్ చేశారు. సినిమా కథలో కొన్ని కల్పిత అంశాలను, రొమాంటిక్ సీన్లను, బ్యాగ్రౌండ్ స్టోరీని అదనంగా జోడించి కొత్త వెర్షన్‌ను సిద్ధం చేశారు.



## ముస్మి గ్రామం లో జోరుగా సీసీ రోడ్లు పోస్తున్న సర్పంచ్ బానోత్ దేవేందర్

సి కె న్యూస్ ప్రతినిధి గ్రామపంచాయతీలో సర్పంచ్ ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన 80% ఓట్లు వచ్చిన కాంగ్రెస్ పార్టీకి మంత్రి వర్యులు సీతక్క ప్రత్యేక చొరవతో మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య సహకారంతో గ్రామ పంచాయతీకి 16 సిసి రోడ్లు మంజూరు అయినాయి వారికి మంత్రి గారికి వజ్జ సారయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న గ్రామ ప్రజలు

సర్పంచ్ ఎన్నికల్లో పోలైన ఓట్ల లో కాంగ్రెస్ పార్టీకి 80 శాతం రావడం పంచాయతీ ప్రజలు భారీ మెజార్టీతో మండలంలోని ఎక్కువ మెజార్టీతో గెలిచిన సర్పంచ్ బానోత్ దేవేందర్ కాంగ్రెస్ పార్టీ గ్రామం అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తున్నారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇంత మెజార్టీ ఇచ్చిన ప్రజలకు రుణం తీర్చుకోవాలని జన్మనిచ్చిన గడ్డను అభివృద్ధి చెంది చేయాలని నిరంతరం కృషి చేస్తున్నా అని చెప్పారు

## ఇందిరమ్మ రాజ్యంలో సాకారమైన సొంతింటి కల.. చిన్న మండవలో ఘనంగా గృహప్రవేశం




సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లిచింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి హాజరయ్యారు.

చిన్న మండవ గ్రామ లో కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచ్ తంగిరాల మాధవి, గ్రామ శాఖ అధ్యక్షులు పర్చగాని వెంకట్రాములు చేతులు మీదుగా రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించారు.""

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, నూతన గృహంలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు పర్చగాని ఏడుకొండలు – నాగమణి దంపతులు మాట్లాడుతూ, తమ సొంతింటి కలను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో చింతకాని మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఆత్మకూరి రవికుమార్, సేవాదళ్ అధ్యక్షులు పర్చగాని సతీష్, ఉపాధ్యక్షుడు దోకుపర్తి గోపి, వార్డు సభ్యులు గుండ్ల అనిల్, కాసిమాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాసిమాల అశోక్, తంగిరాల నరసింహారావు,పర్చగాని సతీష్, గుండ్ల వెంకటేశ్వర్లు, పర్చగాని సీతయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, మోర్ల కృష్ణ, కోయ నాగేశ్వరరావు, తుపాకుల వెంకటనారాయణ, గుండ్ల కృష్ణ రమాదేవి, చింతల రామారావు, గ్రామ పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం చిన్నఘనాపూర్ రైతుల అవస్థలు

- సొసైటీకి ఇప్పటికీ చేరని ఎరువులు
- IFFCO
- అన్నిపంటలకు అనువైనడీ.
- ఎరువులు
- IFFCO
- IFFCO
- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం




సి కే న్యూస్ కొల్చారం నర్సాపూర్ :మెదక్ జిల్లాకొల్చారం మండలంలోని చిన్నఘనాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఖరీఫ్ సాగు పనులు ఊపందుకున్న సమయంలో యూరియా లేక రైతులు పొరుగు గ్రామాలకు వెళ్లి ఎరువుల కోసం తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఇతర ప్రాథమిక వ్యవసాయ సంఘాలకు యూరియా సరఫరా జరుగుతుండగా, చిన్నఘనాపూర్ సొసైటీకి మాత్రం ఇప్పటివరకు ఒక్క బస్తా కూడా రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇది సొసైటీ పాలకవర్గం నిర్లక్ష్యమా, లేక వ్యవసాయ శాఖ అధికారుల వైఫల్యమా అని ప్రశ్నిస్తున్నారు. పంటల ఎదుగుదల దశలో యూరియా అత్యవసరమని, సమయానికి ఎరువులు అందకపోతే దిగుబడులపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చిన్నఘనాపూర్ సొసైటీకి యూరియా సరఫరా చేసి రైతుల ఇబ్బందులు తొలగించాలని వారు డిమాండ్ చేశారు.

**డిసిఓ పద్మ వివరణ...**

రైతులకు ఇబ్బంది కలగకుండా మార్క్ పెడ్ డి ఎం తో మాట్లాడడం జరిగింది నేటి సాయంత్రం వరకు చిన్న ఘనపూర్ సొసైటీకి యూరియా అందేలా చర్యలు తీసుకుంటామని డిసిఓ పద్మ తెలిపారు.

# గార్లఓడ్డులో కోతుల బెడదకు చెక్..

- గ్రామస్తులతో కలిసి కోతులను తరిమికొట్టిన గ్రామ పెద్దలు
- ప్రజల సమస్యకు స్పందించి ప్రత్యేక కార్యక్రమం.. అడవివైపు తరలించిన గ్రామస్తులు



సి కె న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జులై 04 2026: ఏన్కూరు మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామపంచాయతీలో గత కొంతకాలంగా కోతుల బెడద తీవ్రరూపం దాల్చడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోతులు ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం, చిన్నారులు, వృద్ధులను భయభ్రాంతులకు గురిచేయడం, రైతుల పొలాల్లో పంటలను ధ్వంసం చేయడం వంటి ఘటనలు తరచూ జరుగుతుండటంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లడంతో గ్రామ పెద్దలు వెంటనే స్పందించారు.

ఈ నేపథ్యంలో శనివారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా లాలు నాయక్, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు కలిసి కోతులను గ్రామం నుంచి అడవివైపు తరిమికొట్టే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ దేవాలయం వద్ద నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కోతులను పెద్దగుట్టల ప్రాంతం వైపు తరలించే ప్రయత్నం చేశారు.

కోతులను గ్రామానికి దూరంగా పంపించేందుకు గ్రామస్తులు డప్పులు, విజిల్స్, ఇతర శబ్ద పరికరాలతో పాటు క్యాట్ బాల్స్, సైకిల్ టైర్లతో మంటలు వెలిగించి పెద్ద శబ్దాలు చేస్తూ వాటిని భయపెట్టారు. గ్రామ ప్రజలంతా ఐక్యంగా పాల్గొని కోతులను అడవివైపు తరిమేందుకు కృషి చేయడంతో కార్యక్రమం విజయవంతంగా సాగింది.

ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, కోతుల బెడద వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల భద్రతతో పాటు రైతుల పంటలను కాపాడేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అవసరమైతే అటవీ శాఖ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల సహకారంతో కోతులను అడవివైపు తరలించే కార్యక్రమం విజయవంతమైందని, భవిష్యత్తులో కూడా కోతుల బెడద కొనసాగితే సంబంధిత శాఖలతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని చూసిన గ్రామ మహిళలు, వృద్ధులు, చిన్నారులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యను గుర్తించి వెంటనే స్పందించిన గ్రామ పెద్దలు, సొసైటీ అధ్యక్షులు, సర్పంచ్, కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులను అభినందించారు. గ్రామంలో కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం కల్పించాలని సంబంధిత అధికారులను గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసు వాహనాల నిర్వహణకు నూతన కార్ హైడ్రాలిక్ వ్యవస్థ ప్రారంభం.

- ఏఆర్ హెడ్‌క్వార్టర్స్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో హైడ్రాలిక్ లిఫ్ట్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.
- వాహనాల నిర్వహణ, మరమ్మతులు మరింత సమర్థవంతంగా చేపట్టాలని సూచన.



సి కే న్యూస్ వివరాలలో జిల్లా పోలీసు శాఖలో వాహనాల నిర్వహణను మరింత ఆధునికంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏఆర్ హెడ్‌క్వార్టర్స్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం వద్ద ఏర్పాటు చేసిన నూతన కార్ హైడ్రాలిక్ లిఫ్ట్ వ్యవస్థను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గురువారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శాస్త్రోక్తంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగాన్ని పరిశీలించి, వాహనాల మరమ్మతులకు అవసరమైన విడిభాగాలు, మెకానిక్ పనిచేసే గదిని తనిఖీ చేశారు. పోలీసు వాహనాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహిస్తూ, అత్యవసర విధులకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. నూతన హైడ్రాలిక్ వ్యవస్థతో వాహనాల మరమ్మతులు వేగవంతంగా, నాణ్యతతో నిర్వహించేందుకు వీలుకలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) పి. మౌనిక ఐపీఎస్, డీఎస్పీ కమటం ఇంద్రవర్ధన్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు టి. మురళి, ఎన్. చంద్రశేఖర్ మరియు రిజర్వ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవీఎంల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా




సి కే న్యూస్ ఈవీఎంల భద్రత, నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.

శనివారం శాంతినగర్‌లోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోదాంలో అమలులో ఉన్న భద్రతా ఏర్పాట్లు, సీసీటీవీ నిఘా, ప్రవేశ నియంత్రణ, ఈవీఎంల నిల్వ విధానం, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈవీఎంల భద్రత, సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గోదాం వద్ద 24 గంటల భద్రతా పర్యవేక్షణ కొనసాగించాలని, సీసీటీవీ వ్యవస్థ నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్వహణ రిజిస్టర్లు, లాగ్‌బుక్‌లను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.

ఈ తనిఖీలో ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలంద ప్రియ, నాయబ్ తహసీల్దార్, సంబంధిత రెవెన్యూ, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## 24 గంటల వ్యవధిలోనే సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే

- కోలారి వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు పనులు ప్రారంభింపచేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్
- గ్రామస్తుల వినతి - ఎమ్మెల్యే స్పందన
- తీరనున్న ప్రయాణికుల కష్టాలు



బజార్ హత్నూర్ మండలంలోని కొల్హారి గ్రామం సమీపంలో వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు వర్షాలతో బురదమయంగా మారి ప్రయాణికులు గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని శుక్రవారం గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారికి చరవాణిలో సమస్య తెలియజేయడంతో స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే అప్రోచ్ రోడ్డు పనులను శనివారం ప్రారంభింపచేశారు.

గ్రామస్తులు మాట్లాడుతూ.. సమస్య ఉంది అని తెలియజేసిన 24 గంటల వ్యవధిలోనే సమస్యకు పరిష్కారం చూపుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... ప్రజల ఆశీర్వాదంతో ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, కొల్హారి అప్రోచ్ రోడ్డు నిర్మాణంతో ఇచ్చొడ నుంచి సోనాల మహారాష్ట్ర వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు తొలుగుతాయని, గ్రామస్తులు సహకరించాలని అన్నారు.

## ఫ్రీ బస్సులతో పురుషులు పుట్ పాత్ పై ప్రయాణం...



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రనికి అయిజ నుండి గద్వాల కు వెళ్లే బస్సులు ఇలా దర్శనం ఇచ్చాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళాకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడంతో ప్రతి బస్సు మహిళా మణులతో నిండిపోగా సీట్లు లేక పురుషులు పుట్ పాత్ పై ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణం సాగిస్తున్న వైనం...

## దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



సి కే న్యూస్ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎంపీ గోడం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ లతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రైతుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన దొడ్డి కొమురయ్య త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఆయన చూపిన పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధనలోనూ, తెలంగాణ ఆత్మగౌరవ పరిరక్షణలోనూ అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువలేమని, వారి ఆశయాల సాధనే వారికి నిజమైన నివాళి అని ఎమ్మెల్యే అన్నారు.

## ఆధునిక సాగు పద్ధతులతో అధిక దిగుబడి

- కాటన్ ప్రొడక్టివిటి - కపాస్ క్రాంతి కార్యక్రమం లో భాగంగా రైతులకు విత్తనాలు పంపిణీ చేసిన
- బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనీష్ కుమార్



సి కే న్యూస్ సోనాల మండల కేంద్రం లోని రైతువేదికలో కాటన్ ప్రొడక్టివిటి – కపాస్ క్రాంతి కార్యక్రమం లో భాగంగా రైతులకు ఉచిత సబ్సిడీ విత్తనాలను బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గుడాల అనీష్ పంపిణీ చేసారు.ఆయన మాట్లాడుతూ రైతులు ఆధునిక సాగు పద్ధతులు పాటించడం వల్ల పెట్టుబడి వ్యయం తగ్గి అధిక లాభాలు పొందొచ్చని,అధిక సాంద్రత పద్ధతి అనుసరించడం ద్వారా తక్కువ విస్తీర్ణంలోనే ఎక్కువ దిగుబడి సాధించే అవకాశం ఉందని,రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ మంచి పంట దిగుబడులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, మార్కెట్ డైరెక్టర్ జంగాల బోజన్న,సుదర్శన్,రైతులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ధర్మసాగర్ హనుమకొండ జిల్లా సుస్మిత గార్డెన్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, గుర్రపు ప్రసాద్, ధర్మసాగర్ మండల అధ్యక్షుడు పెసరు రమేష్ కు ఘన సన్మానం

**సీకే న్యూస్ జూన్ 4 శనివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**స్థానిక ధర్మసాగర్ సుష్మిత గార్డెన్ ఆవరణంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా కీ చెందిన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముఖ్య అతిథులుగా గుర్రప్రసాద్ ను నూతనంగా ఆహ్వానించడం ధర్మసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా పెసరూ రమేష్ కు పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.
కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రపు ప్రసాదు, ధర్మసాగర్ మండల అధ్యక్షులు పెసరు రమేష్ మాట్లాడుతూ, ధర్మసాగర్ మండలం లోని ఏ గ్రామానికి అయినా ఎటువంటి అవసరం ఉన్న, ఆపద ఉన్న కష్టం ఉన్న, మాకు ఒక ఫోన్ కాల్ చేసి మాట్లాడితే మీ ముందు మీ కష్టాల్లో పాలుపంచుకొని ఉంటాము అని అన్నారు.మండలంలోని అన్ని గ్రామాలలోనికి ఎటువంటి క్లిష్ట పరిస్థితులు ఉన్నవో అవి తెలుసుకొని ఎమ్మెల్యే శ్రీహరి దృష్టికి ,ఎంపీ కావ్యం దృష్టికి తీసుకువెళ్లి గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు తొలగించి అభివృద్ధికి పెద్ద పీట వేస్తామని అన్నారు. తదనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ గుర్ర ప్రసాదు పెసర్ రమేష్ కు శాలువాలతో సన్మానించినారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ, గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీఎం సహాయం నిధి ప్రజలకు గొప్ప వరం...

- **పేదప్రజల సీఎం సహాయం నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే గారు**



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**ఈరోజు గద్వాల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మల్దకల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయం నిధి ద్వారా మంజూరైన చెక్కులను లిఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు మరియు ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి బండ్ల జ్యోతి గారి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.

రాముడు ౦/శీ బోయ రాముడు కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.

కిష్టన్న కురువ
వా/శీ మల్లన్న కు (చికిత్స) నిమిత్తం 26000 రూపాయల చెక్కును.

సోమేశ్వరి
వా/శీ కృష్ణ కు (చికిత్స) నిమిత్తం 23000 రూపాయల చెక్కును.

మంగలి తిమ్మగూడూరు
వా/శీ ఏం తిమ్మయ్య కు (చికిత్స) నిమిత్తం 22500 రూపాయల చెక్కును.

ఖ గుడ్డయ్య
ఔ/శీ గుడ్డయ్య కు (చికిత్స) నిమిత్తం 19000 రూపాయల చెక్కును.

పెద్ద నరసమ్మ మ్మ ఎ/శీ తాయన్న కు (చికిత్స) నిమిత్తం 16000 రూపాయల చెక్కును.

సోమేశ్వరి వా/శీ కృష్ణ కు (చికిత్స) నిమిత్తం 15500 రూపాయల చెక్కును.

వడ్ల నాగయ్య వా/శీ వడ్ల నాగయ్య కు (చికిత్స) నిమిత్తం 10000 రూపాయల చెక్కును.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనంతు శ్రీను మృతి గ్రామానికి తీరని లోటు

**మాజీ సింగిల్ విండో చైర్మన్ వీరంరెడ్డి శంబిరెడ్డి**



**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు**
మండల పరిధిలో ఉన్న పరెడ్డిగూడెం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ అనంతు సైదమ్మ సైదులు సోదరుడు తాపీ మేస్త్రి అనంత శ్రీను మృతి పరెడ్డిగూడెం గ్రామానికి తీరని లోటు అని సర్వారం సింగల్ విండో మాజీ చైర్మన్ వీరం రెడ్డి శశీబి రెడ్డిఅన్నారు అనంతు శ్రీను గ్రామంలో అందరితో కలివిడిగా ఉండేవారని వారి హఠాత్తు మరణం అందరిని ఆశ్చర్యపరిచిందని వారు అన్నారు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి ప్రార్ధి వద్దేహంపై పూలమాలతో ప్రత్యేక నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్ వీరం రెడ్డి అంజిరెడ్డి మాజీ వార్డు మెంబర్ మండల్ వెంకటరెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోవింద్ రెడ్డి అంబండి గోవింద్ రెడ్డి అనంత సైదులు నాగయ్య వీరబాబు తదితరులు పాల్గొన్నారు

# గరిడేపల్లిమండల పార్టీ అధ్యక్షుడుగా మంత్రి ఉత్తం అనుచరుడు

**నూతనమండల పార్టీ అధ్యక్షులు త్రిపురశీ అంజన్ రెడ్డి**

**గరేడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు**



గరిడేపల్లి నూతన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులుగా రెండోసారి ఏకీగ్రీవంగా ఎన్నికైన గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన మంత్రి ప్రధాన అనుచరుడు త్రిపురం అంజన్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గాంధీభవన్ నుండి ఉత్తర్వులుజారీ చేశారు మండల పార్టీ అధ్యక్షులు త్రిపుర అంజన్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో రెండోసారి మండల పార్టీ బాధ్యతలు అప్పగించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎమ్మెల్యే పద్మావతి కిఎల్లప్పుడు రుణపడి ఉంటానని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తానని వారు అన్నారు వారి నియామకంపై మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు వారిలో ఎల్బీనగర్ గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ నాయకులు ఓరుగంటి చిరంజీవి జిల్లా కార్యదర్శి బచ్చులకూరి కృష్ణ ప్రసాద్ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామంజిగౌడ్ గిరిజన నాయకులు మీసాల సైదా రమేష్ సుధాకర్ జలంధర్ ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులుమేకల మల్లారెడ్డి సర్పంచ్ కేతపల్లి నరసయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కపాస్ క్రాంతి పత్తి విత్తనాలను ప్యాకెట్లను రైతులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గారు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో గద్వాల డివిజన్ నందు సంబంధించిన రైతులకు కపాస్ క్రాంతి పత్తి విత్తనాలను ప్యాకెట్లను ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారు చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ నాగేష్,మాజీ సర్పంచులు వాసు, విజమ్ భాస్కర్ రెడ్డి, నాయకులు వెంకటన్న, మహేశ్వర్ రెడ్డి, అధికారులు, నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు..

# పగలు అక్రమ ఇసుక డంపులు సీజ్..రాత్రికి మాయం

**పెబ్బేరు జూలై04 (సి కే న్యూస్)**అక్రమ ఇసుక దందాకు పట్టపగ్గాలు లేకుండా పోతున్నాయి. అధికారులు పట్టుకున్న గంటల్లోనే రాత్రి వేళల్లో ఇసుక మాయం అవుతుంది. పెబ్బేరు మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో అధికారులు ఇసుక డంపులు పగలు సీజ్ చేస్తే రాత్రికి రాత్రి అక్రమార్కులు టిప్పర్ల ద్వారా తరలిస్తు మాయం చేస్తున్నారు. పెబ్బేరు మండలం రంగాపురం గ్రామస్తుల వివరాల మేరకు నిత్యం రాత్రి వేళలో కృష్ణానదిలో రాత్రి పూట ఇసుక తవ్వకాలు జరిపి ట్రాక్టర్ల ద్వారా పెద్ద మొత్తంలో డంపులు చేస్తున్న సమాచారం సంబంధిత రెవెన్యూ, పోలీస్ సిబ్బందికి ఇసుక డంపుల గురించి గురువారం గ్రామస్తులు సమాచారం అందించడంతో విషయం తెలుసుకున్న సంబంధిత అధికారులు కృష్ణానది తీరాన ఉన్న రంగాపురం గ్రామానికి చేరుకొని పెద్ద మొత్తంలో ఇసుక డంపులు గుర్తించారు.దాదాపు 112 ట్రాక్టర్ల ఇసుక డంపులు గుర్తించి తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి,ఎస్ఐ వెంకటేష్ గౌడ్ సీజ్ చేశారు.అయితే గురువారం సీజ్ చేసిన ఇసుకను శుక్రవారం రాత్రి టిప్పర్ల ద్వారా ఇసుకాసురులు రాత్రికి రాత్రి మాయం చేశారు.ఒక పక్క అధికారులు ఇసుక డంపులు సీజ్ చేయడం చేపట్టడం రాత్రికి రాత్రే డంపులు మాయం చేయడం గమనార్హం...వారిపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



**పోలీస్ కేసులు నమోదు చేస్తాం...**
సీజ్ చేసిన ఇసుక మాయం కావడం అనేది ఒక తీవ్రమైన చట్టవిరుద్ధమైన చర్య కాబట్టి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీజ్ చేసిన ఇసుక డంపులను శుక్రవారం రాత్రి టిప్పర్ల ద్వారా తరలించిన రంగాపురం గ్రామానికి చెందిన నరేందర్ అనే వ్యక్తిపై పెబ్బేరు పోలీసులకు పిర్యాదు చేశామని తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎంతటి వారైనా చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కేసులు నమోదు చేయించడమే కాకుండా జరిమానాలు విధిస్తామని వారు తెలిపారు.

# గ్రామ అభివృద్ధి దిశగా సర్పంచ్

**సీకే న్యూస్ కొల్చారం నర్సాపూర్:**మెదక్ జిల్లాకు కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో మురికి కాలువలు గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ గ్రామానికి ఇచ్చిన మాట నిలబెట్టుకోటానికి గ్రామంలో విద్యుత్ దీపాలు గాని మృతి కాలువగానే వేగవంతంగా ఎంతో గ్రామం పరిశుభ్రతతో ఉండాలంటే పాతర్ దయాకర్ గౌడ్ మీడియాకు ముందు మాట్లాడు ఈ సందర్భంగా గ్రామానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నానని విధేయత సమస్యలు గానీ విద్యుత్ దీపాలు గాని సమస్యలు గానీ మురికి కాలువలు రోడ్డు మీద అక్కడక్కడ చిన్నచిన్న గుంటలు కనిపించినప్పటికీ ఇట్లా ఎంతో పరిశుద్ధతో ఉంచాలంటనే గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తారని రోడ్ల పొట్ట పిచ్చి మొక్కలు గాని తొలగిస్తానంటాని



అలాగే గల్లి గల్లి కి గడ్డి మందు పిచికారి చేపిస్తారంటది వర్షకాలం కావడంతో దోమలతో ప్రజలు ఇబ్బంది పడదంటని బీజింగ్ పౌడర్ డేబే డే తలపిస్తున్న గ్రామ సర్పంచ్ పాత్ర దయాకర్ గౌడ్ పొతంశెట్టి పల్లి గ్రామం అంటే కొల్చారం మండలంలో అతిపెద్ద గ్రామం నిలిచి ఉండాలని బాధ్యత తీసుకొని ప్రజలకు ఆకట్టుకుంటుంది గ్రామ సర్పంచులు వార్డ్ నెంబర్లు పాల్గొన్నారు

# నాసిరకము విత్తనాల తో ఆందోళన లో రైతులు ..



**సి కె న్యూస్** బజార్ హత్నూర్ మండలం కేంద్రమ్ లోని రైతులు వేసిన తేజస్విని సోయాబీన్ రకం సరిగా మొలకెత్తని కారణంగా రైతులు కంపెనీ పైన చర్య తీసుకుని రైతులకు నష్టపరిహారం ఇప్పించవలసిందిగా బజారత్నూర్ ఎమ్మార్వో గారికి అలాగే బజార్హ త్నూర్ ఏఈఓ గారికి వినతిపత్రం ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరడం జరిగింది రైతులు తోకల విఠల్, చంద్ర శేఖర్, ప్రభాకర్, సంజీవ్, శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు

# అంగన్ వాడి టీచర్ మంజుల మృతి,

**అంతక్రియలో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే**



**సి కె న్యూస్** చేగుంట మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణరెడ్డి సతీమణి మంజుల, శుక్రవారం రాత్రి అకస్మాత్తుగా మరణించారు, మరణించిన విషయం తెలుసుకొన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఇబ్రహీంపూర్ గ్రామంలో జరుగనున్న అంతక్రియలో పాల్గొని, నారాయణరెడ్డి కి మనోధైర్యం నింపారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ముదాం శ్రీనివాస్ వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దాడి చేసిన సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలి...

- **మా అమ్మ నుండి తీసుకున్న 35 లక్షలు ఇప్పించాలి...**
- **విలేకర్ల సమావేశంలో బాధితుల వేడుకోలు**




**సి కె న్యూస్ ప్రతినిది ఖమ్మం, జూలై 4 :** తీసుకున్న డబ్బులు ఇవ్వమని అడిగినందుకు దాడి చేసిన సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ కేలోతు రమేష్ పై చర్యలు తీసుకుని, రూ...35 లక్షలు ఇప్పించాలని భాదితులు వేసుకున్నారు. శనివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రఘునాధపాలెం మండలం జింకల తండా కు చెందిన బాణోత్ వాణి, బాణోత్ వెంకట్ మాట్లాడుతూ... తమ మాతృమూర్తి బాణోత్ పద్మ వద్ద ఖమ్మం గొల్లగూడెం రోడ్ లో ఉంటున్న సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ కేలోతు రమేష్ 35 లక్షలు అప్పు తీసుకున్నాడని తెలిపారు. రమేష్ సొంత తమ్ముడు కావడంతో తమ అమ్మ మధ్యవర్తిగా ఉండి కొంతమంది నుండి రమేష్ కు అప్పు ఇప్పించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు డబ్బులు ఇవ్వకుండా రమేష్ తప్పించుకుని తిరుగుతున్నాడని, డబ్బులు ఇచ్చిన వారి ఒత్తిడి ఎక్కువ కావడంతో గట్టిగా అడిగినట్లు తెలిపారు. డబ్బులు ఇస్తామని కబురు చేయడంతో జూన్ 27న వెళ్లగా మా వద్ద ఉన్న ప్రాంసరి నోట్లు చింపేసి బెదిరించాడని, దీనిపై నిలదీయడంతో తమపై దాడి చేసారని వాణి ఆవేదన వ్యక్తం చేసారు. పురుగుల మందు తాగి చావాలంటూ డబ్బాను మా అమ్మపైకి విసిరేసి దుర్భాషలాడాడని తెలిపారు. మనస్తాపం చెందిన మా అమ్మ పద్మ పురుగు మందు తాగి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతోందని పేర్కొన్నారు. ఈ ఘటనపై ఖానాపురం పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసామని , వారం రోజులైనా పోలీసులు పట్టించుకోవడం లేదని తెలిపారు. తమపై దాడి చేసిన రమేష్ పై చర్యలు తీసుకుని, అప్పుగా తీసుకున్న 35 లక్షలను ఇప్పించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# వివాహా వేడుకలకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

- **బాసు హనుమంతు నాయుడు గారు**



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం మిట్టదొడ్డి గ్రామంలో విష్ణు వెడ్స్ పల్లవి మరియు గోర్లఖాన్ దొడ్డి గ్రామంలో జి.ప్రసాద్ వెడ్స్ జి. మానస ల వివాహా వేడుకలకు హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి, ఆశీర్వదించి,హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.....
ఈ కార్యక్రమంలో సర్పంచు సాకి డేవిడ్,నూర్ పాషా,రంగస్వామి,పరమేష్,నాగరాజు,మద్దిలేటి,మహేష్ గౌడ్,ఉరుకుందు,ఆంజనేయులు,శివ,నరసింహులు,రాజు,మహేష్, కృష్ణ, రవి, మోహన్,భాస్కర్, మహేందర్,రాముడు, మల్లికార్జున్,మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

## SIR ప్రక్రియ ప్రతి ఒక్క పౌరుడు బాధ్యత

- పిలుపునిచ్చిన చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల కేంద్రం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మనోహర్ బాబు ఆధ్వర్యంలో గ్రామ సెక్రెటరీ రమేష్ బాబు పర్యవేక్షణలో బిఎల్వోల సహకారంతో పంచాయతీ కార్యాలయంలో ఓటర్ నమోదు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుంది.

ఈరోజు ఉదయం నుండి గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజలకు ఉత్సాహంగా తమ యొక్క ఓటరు నమోదు ప్రక్రియను ఎటువంటి తప్పులకు తావు లేకుండా నమోదు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోలా ఉమారాణి,చింతకాని గ్రామ వార్డు మెంబర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ తలారి వేణు, అంగన్వాడి టీచర్లు,పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత,




బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్
జూలై 04 (సీ కే న్యూస్) చేగుంట

చేగుంట మండలం పెద్ద శివనూర్ గ్రామంలో ఇటీవల మరణించిన ఎర్ర నర్సిములు మరణించిన విషయం తెలుసుకొని చందాయిపేట్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బుడ్డ భాగ్య రాజ్ శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి,అతని దశ దిన కర్మకు అతన్ని కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అన్నం ఆంజనేయులు, వడియారం ఎల్లం, ఎర్ర బాలు, తలారి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గంగాధరి వెంకటేశ్వర్లు భౌతిక దేహానికి ఘన నివాళులు అర్పించిన చిన్నమండవ గ్రామ కాంగ్రెస్ కమిటీ.




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చిన్నమండవ గ్రామ నివాసి పేద కుటింబికుడు మేకల కాపరి అయిన గంగాధరి వెంకటేశ్వర్లు గత రాత్రి అకాల మరణం చెందాడు ఈ మరణ వార్త విన్న గ్రామ కాంగ్రెస్ కమిటీ వెంటనే అతని భౌతిక దేహానికి పూలమాలలు వేసి అతనికి ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారిని ఓదార్చడం జరిగింది. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్, వార్డ్ నెంబర్లు కాశీమాల కిరణ్ కుమార్, గుండ్ల అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, డీలర్ పర్చగాని తిరుపతి రావు, మోచర్ల చంద్రశేఖర్, మోచర్ల వెంకటేశ్వరావు, గంగాధరి నగేష్, గంగాధరి ప్రభాకర్, గుండ్ల ఏసు తదితరులు పాల్గొన్నారు...

# అమెరికాలో ఆర్థిక సంక్షోభంతోటే ప్రపంచ దేశాలపై యుద్ధం




**అమెరికాలో ఆర్థిక సంక్షోభం తోటే ప్రపంచ దేశాలపై యుద్ధం**

**చమురుపై ఆదిపత్యం కోసమే ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధం**

**భారతదేశంలో బిజెపి ప్రభుత్వంతో రాజ్యాంగ సంక్షోభం**

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు .**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**
అమెరికాలో ఆర్థిక సంక్షోభం తీవ్ర రూపం దాల్చిందని , దాని ఫలితంగానే ప్రపంచంలో చమురుపై ఆధిపత్యం కోసమే అమెరికా, ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ పై యుద్ధం చేస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. చింతకాని మండల పరిధిలోని నాగలవంచ గ్రామంలో వంకాయలపాటి రామయ్య ఫంక్షన్ హాలు నందు సిపిఎం మధిర డివిజన్ రాజకీయ శిక్షణ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. శిక్షణా తరగతులకు సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ప్రిన్సిపాల్ గా, వైస్ ప్రిన్సిపాల్ గా పాపినేని రామ నరసయ్య వ్యవహరించారు. తొలుత శిక్షణా తరగతుల ప్రారంభ సూచికంగా సిపిఎం పతాకాన్ని సిపిఎం చింతకాని మండల సీనియర్ నాయకులు కొండ్రు జానకిరామయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సామినేని రామారావు చిత్రపటానికి శిక్షణా తరగతులకు హాజరైన వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం
అంతర్జాతీయ - జాతీయ పరిస్థితులు అనే అంశంపై నున్నా నాగేశ్వరరావు బోధించారు. ప్రపంచాన్ని మార్చగలిగే శక్తి కమ్యూనిజానికి మాత్రమే ఉందన్నారు. అమెరికా ఇజ్రాయిల అన్యాయిదాల పేరుతో ఇరాన్ పై యుద్ధం చేస్తుందన్నారు. కానీ వాస్తవంగా చమరుపై ఆధిపత్యం కోసమే ఈ యుద్ధం అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం ఎక్కడ సంపద ఉంటే అక్కడకు వెళ్లి దాడులు చేస్తుందన్నారు. ప్రపంచంలో మదటపు ఏనుగులా అమెరికా వ్యవహరిస్తుందని విమర్శించారు. 1990 వరకు అమెరికా ప్రపంచ దేశాలపై ఆదిపత్యం చలాయించలేదన్నారు. 1990 తర్వాత సోవియట్ లో కమ్యూనిస్టు ప్రభుత్వం పడిపోయిన తర్వాత అమెరికా తన ఆదిపత్యాన్ని చలాయిస్తూ వస్తుందన్నారు. అమెరికా సామ్రాజ్యవాద విధానాల వలన ప్రపంచ దేశాలలో అశాంతి నెలకొంది అన్నారు. అమెరికా క్యూబ నాటి అధ్యక్షుడు ఫెడల్ కాస్ట్రోను హత్య చేయటానికి 635 సార్లు హత్య ప్రయత్నం చేసింది అన్నారు. అమెరికా క్యూబా పై ఎన్ని ఆంక్షలు విధించిన క్యూబా లొంగలేదన్నారు. ఇరాన్ మన దేశానికి అతి తక్కువ ధరకే చమురు గ్యాస్ సరఫరా చేస్తుంటే అమెరికా అడ్డుకుందన్నారు. ట్రంప్ వచ్చిన తర్వాత ఇరాన్ పై అన్యాయిదాల పేరుతో దాడులు పెరిగిపోయాయి అన్నారు. చైనా, రష్యా సహకారంతో ఇరాన్ కూడా అమెరికా, ఇజ్రాయిల్ కు ధీటుగా బదులిచ్చిందన్నారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రస్తుతం ఇరాన్ పై విజయం సాధించామని చెబుతున్నప్పటికీ వాస్తవంగా ఓడిపోయిందన్నారు. ఇరాన్ ప్రతిగా అమెరికా మిత్ర దేశాలపై డ్రోన్ల దాడి చేయడంతో అమెరికా కంగు తిన్నదన్నారు. ప్రపంచంలో రెండు దేశాల మధ్య యుద్ధాలు జరిగిన ఆ ప్రభావం మిగతా దేశాలపై పడుతుందన్నారు. అదే ప్రభావం మన భారతదేశంలో గ్యాస్, చమురుపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు. ఇరాన్ ను అమెరికా నాశనం చేయటానికి చివరకు బంకరు బాంబులు ప్రయోగించిందన్నారు. అయినా ఇరాన్ దీటుగా బదులిచ్చిందన్నారు. అమెరికా ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయిందన్నారు. ఒకనాడు స్వేచ్ఛ వాణిజ్యం, సరళీకరణ ప్రపంచానికి దిక్సూచి అన్న దేశాలే నేడు అవి అవసరం లేదు అంటున్నాయ అన్నారు. పాకిస్తాన్ పై సింధూరి పేరుతో మన దేశం యుద్ధం చేసిందని, కానీ కేవలం మూడు రోజులలోనే యుద్ధం ముగించారని, దీనికి కారణం తానేనని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించడం మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నోరు విప్పక పోవటం దారుణం అన్నారు. రాముడు పేరుతో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం చివరకు అయోధ్యలో రాముడు ఆదాయాన్ని కూడా దోసుకుంటుందన్నారు. సుమారు 200 కోట్ల రూపాయలను రాముడు సొమ్మును దోసుకున్నారన్నారు. బిజెపి అధికారంలోకి రావడానికి కారకులైన అనేక సెక్షన్ల వారు నేడు బిజెపిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి అన్నారు. మతాన్ని అడ్డం పెట్టుకొని బిజెపి అధికారంలోకి వస్తుందని విమర్శించారు. ప్రపంచం కమ్యూనిజం వైపు అడుగులు వేస్తుంది అన్నారు. ఈ శిక్షణ తరగతులకు సిపిఎం మధిర డివిజన్ కమిటీ సభ్యులు, మండలాల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల బాధ్యులు, ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం....

**చింతకాని మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు చిర్రా ఉపేందర్ ఆధ్వర్యంలో**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం ఇంచార్జ్ రవీంద్ర పాల్గొని, మాట్లాడుతూ .. ప్రతి మాదిగ పల్లెలో మంద కృష్ణ మాదిగ పుట్టినరోజును మరియు ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం కోసం గ్రామ గ్రామాన విస్తృత పర్యటన నిర్వహించి

అనంతరం బొప్పారం గ్రామం లో మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.

వర్గీకరణ సాధకుడు, పేదల గుండెచప్పుడు, మాదిగల ఆరాధ్య దైవం కృష్ణ మాదిగ స్థాపించిన ఎమ్మార్పీఎస్ ఈ రోజున యావత్ దేశాన్ని తాకేలా సాంఘిక సంక్షేమ పథకాలలో అగ్రగామిగా నిలిచిందని, అలాంటి నాయకుని పుట్టినరోజును మరియు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి మాదిగ పల్లెల్లో జెండాలు ఎగరవేసి ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.





ఈ కార్యక్రమంలో సాయి కృష్ణ, ఉదయ్ రామ్, అక్షయ్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రజాసేవలో నిజాయితీ, క్రమశిక్షణే ఉద్యోగికి నిజమైన సంపద: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



- నిబద్ధతతో ప్రజలకు చేసిన సేవలే శాశ్వత గుర్తింపుగా నిలుస్తాయి
- 41 ఏళ్ల నారాయణమూర్తి అంకితభావ సేవలను కొనియాడిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని, విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసిన అధికారులు పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. కలెక్టరేట్‌లో జూన్ 2026లో పదవీ విరమణ పొందిన తహసీల్దార్ సూపరింటెండెంట్ ఎస్.వి. నారాయణమూర్తికి శనివారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి పాల్గొని నారాయణమూర్తి అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ సేవ అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి లభించే గొప్ప అవకాశమని అన్నారు. నారాయణమూర్తి 41 సంవత్సరాలపాటు వివిధ హోదాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించారని పేర్కొన్నారు. కార్యాలయ నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతాయుత వైఖరితో సహచర ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ప్రభుత్వ విధులను నిర్వహించే ప్రతి ఉద్యోగి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని, పదవులు తాత్కాలికమైనవైనా, సేవల ద్వారా సంపాదించుకున్న మంచి పేరు శాశ్వతంగా నిలిచిపోతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలో ఆయన చూపిన నిబద్ధత, అంకితభావం యువ ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. పదవీ విరమణ ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, కుటుంబ సభ్యులతో మరింత సమయం గడుపుతూ ఆరోగ్యవంతమైన, ప్రశాంతమైన, ఆనందకరమైన జీవితాన్ని గడపాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జీవితంలో రెండో ఇన్నింగ్స్‌ను కూడా అదే ఉత్సాహంతో ప్రారంభించి సమాజానికి తమ అనుభవాన్ని పంచాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ నారాయణమూర్తి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉద్యోగులు నారాయణమూర్తితో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన సేవలను ప్రశంసించారు. కుటుంబ సభ్యులు జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్డీఓ సునీల్‌రెడ్డి, డీఆర్‌డీఏ శ్రీరాం, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిదీన్, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను కూల్చివేస్తే నాన్ బెయిలబుల్ కేసులు



**సి.కె న్యూస్ కొల్చారం నర్సాపూర్ :** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం రాజీపేట గ్రామంలో వడ్ల ప్రభు చారి అనుమతులు లేకుండా తన పొలం గట్టు వెంబడి ఉన్న ఈత చెట్లను జె సి బి సహాయం తో తీసివేంచాడు అందుకు గాను రాజీపేట గౌడ సంఘం వారు సంబంధిత ఎక్సైజ్ శాఖ వారికి దరఖాస్తు ఇవ్వడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ గులాం ముస్తఫా మాట్లాడుతూ గౌడ గీత కార్మికులకు ఈత చెట్లే జీవనాధారంగా బతుకుతున్నారని బతుకుతున్నారని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అనుమతులు లేకుండా ఈత చెట్టును కూల్చివేస్తే నాన్ బెయిలబుల్ కేసులు చేస్తామని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారు హెచ్చరించారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా ఈత చెట్లను కూల్చివేస్తే ఎక్సైజ్ శాఖ చట్ట ప్రకారం 1968 కేసులు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. అందుగాను జిల్లాలో ఎక్కడైనా అనుమతులు లేకుండా చెట్లను కూల్చివేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సతీష్ ట్రైనీ ఎస్సై రాఘవేంద్రరావు వారి సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజా విప్లవ గాయకుడు కామ్రేడ్ అరుణోదయ... నాగన్నకు ఇవే మా జోహార్లు

ఆయన జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డా కె వి కృష్ణారావు లెనిన్ నగర్ అరుణోదయ... నాగన్న పార్థిక దేహాన్నికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు . ప్రజా సాంస్కృతిక ఉద్యమం పట్ల ఆయనకున్న నిబద్ధత చాలా గొప్పదని ఆయన మరణం బహుజనులకు తీరని లోటని పేద కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొన్న మహనీయుడని ఆయన జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం ఆయన ఆటపాటలతో సమాజాన్ని మేల్కొల్పి పేదవాడి గుండెలో వెలుగై నిలిచారని అన్నారు . ఈ కార్యక్రమంలో పగడాల నరేందర్ , బొబ్బిలి భరత్ చంద్ర , బానోతు భద్రు నాయక్ , అనిల్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు .



# 'అబ్దాలీ' గా చించేశాడుగా..

యంగ్ హీరో విరాట్ కర్ణ ప్రధాన పాత్రలో, దర్శకుడు అభిషేక్ నామా తెరకెక్కించిన డివైన్ మైథలాజికల్ థ్రిల్లర్ 'నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్' జూలై 3న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకొచ్చింది. సనాతన ధర్మం, పురాతన ఆలయాల రహస్యాలు, భారీ విజువల్ ఎఫెక్ట్స్‌తో రూపొందిన చిత్రం ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకుంటోంది. ముఖ్యంగా సినిమాలోని విజువల్స్‌తోపాటు విలన్ పాత్రలో నటించిన రిషబ్ సాహ్నీ నటన ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. సినిమాలో 'అబ్దాలీ' పాత్రలో కనిపించిన రిషబ్ సాహ్నీ తన పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తున్నాడు. ప్రతి సన్నివేశంలోనూ తన కళ్లలో కనిపించే తీవ్రత, బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీతో ఒక భయానక ప్రతినాయకుడిగా ఆకట్టుకున్నాడు. తెరపై ఆయన కనిపించిన ప్రతిసారీ కథలో ఉత్కంఠ మరింత పెరిగిందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. సోషల్ మీడియాలో కూడా రిషబ్ నటనపై ప్రశంసల వర్షం కురుస్తోంది. అబ్దాలీ ఎంట్రీతో థియేటర్‌లో వాతావరణమే మారిపోయింది.. హీరోతో సమానంగా విలన్ పాత్రకు బలం తీసుకొచ్చాడు.. రిషబ్ సాహ్నీ కెరీర్‌లో ఇదే బెస్ట్ పెర్ఫార్మెన్స్ అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. 'నాగబంధం' కథ శ్రీరంగపురంలోని ఓ పురాతన ఆలయాన్ని కేంద్రంగా సాగుతుంది. అక్కడ దాగి ఉన్న బ్రహ్మకమలం, మహాశక్తివంతమైన 'నాగబంధం' గ్రంథాన్ని సొంతం చేసుకుని అమరత్వం పొందాలని ప్రయత్నించే దుష్టశక్తుల కుట్ర చుట్టూ కథ తిరుగుతుంది. ఈ ప్రమాదాన్ని అడ్డుకునేందుకు రంగంలోకి దిగిన యువకుడు 'రుద్ర' చేసే సాహసయాత్ర ప్రేక్షకులకు థ్రిల్లింగ్ అనుభూతిని అందిస్తుంది. ప్రస్తుతం 'నాగబంధం'లో రిషబ్ సాహ్నీ నటన సోషల్ మీడియాలో విస్తృత చర్చకు దారి తీస్తోంది.

# హాట్ స్టార్!


ప్రీతి అస్రాని




# మళ్లీ కొత్త ప్రేమ్ కహానీతో..

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఎన్నో విలక్షణమైన, విజయవంతమైన చిత్రాలను అందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ 'ఈవీవీ సినిమాస్' తాజాగా తమ కొత్త ప్రాజెక్ట్‌ను ప్రకటించింది. ఈవీవీ సినిమాస్ ప్రొడక్షన్ నెం.10గా, అలాగే ఎన్‌వీఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం.1గా సంయుక్తంగా నిర్మిస్తున్న నూతన చిత్రం శనివారం అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. హర్ష్ రోషన్, ప్రియాంక ఆచార్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రం ఒక నిజ జీవిత సంఘటన ఆధారంగా తెరకెక్కనుంది. ఇంటెన్స్ లవ్ డ్రామా నేపథ్యంలో సాగే ఈ చిత్రం ప్రేక్షకులకు ఒక సరికొత్త అనుభూతిని ఇస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేసింది. పూజా కార్యక్రమానికి నటుడు ఈవీవీ ఆర్యన్ రాజేష్, ఎన్‌వీ కృష్ణారెడ్డితోపాటు పలువురు సినీ ప్రముఖులు హాజరై చిత్ర యూనిట్‌కు బెస్ట్ విషెస్ తెలిపారు. చిత్రానికి అరుణ్ బాల్, శ్రీరంజని, వినీల్, జిజు సన్నీ తదితర సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు.

# అందుకు.. థాంక్యూ అనిల్!

తెలుగు నేలకి చెంది కోలీవుడ్‌లో సెటిలైన కొంతమంది నటుల్లో ప్రముఖ కమెడియన్ శ్రీమాన్ కూడా ఒకరు. తమిళంలో ఎన్నో సినిమాలు కమెడియన్‌గా చేశారు. తాను నటించిన ఎన్ని సినిమాలు తెలుగులో డబ్బింగ్ అయినా తానే స్వయంగా డబ్బింగ్ చెప్పుకొని తాను ఎప్పటికీ తెలుగువాడినే అని చెప్పిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి. అయితే ఇన్నేళ్ల తన సినీ కెరీర్‌లో ఇప్పటికొచ్చి ఒక్క తెలుగు సినిమాలో కూడా తాను కనిపించలేదు. ఇది ఒకింత ఆశ్చర్యకరం కాగా దానిని బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనీల్ రావిపూడి తీర్చేసారని శ్రీమాన్ తనకి స్పెషల్ థాంక్స్ తెలిపారు. మీడియాలో ఓ వీడియో సహా అనీల్‌తో కొన్ని ఫోటోలు షేర్ చేసుకొని తన మాతృభాష తెలుగులో మొదటి సినిమా చేసినందుకు ఎంతో ఆనందంగా ఉందని, నన్ను నేనే ఒకసారి తెలుగు సినిమాలో నటిస్తున్నానా? అని గిచ్చుకున్నాను అని ఆ అవకాశం కల్పించిన అనీల్ రావిపూడికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని కాంచన నటుడు తెలిపారు. ఇప్పుడు వెంకీ మామ, కళ్యాణ్ రామ్ కాంబినేషన్‌లో అనీల్ రావిపూడి సాలిడ్ ఎంటర్టైనర్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో శ్రీమాన్ నటిస్తున్నారు. ఆల్రెడీ మొదటి షెడ్యూల్‌ని కూడా పూర్తి చేసుకున్నట్టు తాను తెలిపారు. ఈ సినిమా ఫుల్ ఎంటర్టైనర్‌గా ఉండబోతుంది అని ప్రామిస్ చేశారు. ఇక ఈ చిత్రానికి జీవి ప్రకాష్ సంగీతం అందిస్తుండగా కీర్తిసురేష్, కృతిశెట్టి హీరోయిన్లు. అలాగే షైన్ స్క్రీన్, జీ స్టూడియోస్ వారు నిర్మిస్తున్నారు.





# ఓటీటీకి వచ్చేస్తున్నాడు!

రామ్‌చరణ్ ప్రధాన పాత్రలో బుచ్చిబాబు దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'పెద్ది'. ఇటీవల విడుదలైన సినిమా హిట్‌టాక్‌ను సొంతం చేసుకుంది. తాజాగా ఈ స్పోర్ట్స్ డ్రామాకు ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. జులై 9నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. కొన్ని రోజులుగా దీని స్ట్రీమింగ్ వివరాలపై వార్తలు వచ్చినప్పటికీ.. తాజాగా నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా వివరాలు పంచుకుంది. తెలుగుతోపాటు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఇది అందుబాటులోకి రానున్నట్లు తెలిపింది.

కథేంటంటే.. విజయనగరం జిల్లాలోని కొండ కింద ఊరు అది. వందల మంది జీవనం సాగిస్తున్నా.. ప్రభుత్వ రికార్డుల్లో ఊరికి గుర్తింపు ఉండదు. అందుకే ఆ ఊరు అన్నా, అక్కడినుంచి వచ్చిన మనుషులన్నా అందరికీ చిన్న చూపు. ఆ ఊళ్లో పుట్టి పెరిగిన వాడే పెద్ది. రోజూ విజయనగరం వెళ్లి కూలి పనులు చేస్తాడు. పేరుకి కూలీ అయినా క్రికెట్‌లో మాత్రం రాటుదేలిన ఆటగాడు. అందుకే విజయనగరం, బొబ్బిలి క్రికెట్ జట్లు వేలంలో పెద్దిని కొనేందుకు పోటీపడుతుంటాయి. ఆరు బంతులకు ఆరు సిక్సర్లు కొట్టగలిగిన మొనగాడైన పెద్దిని అంతా ఆట కూలీ అని పిలుస్తుంటారు. అలాంటి పెద్ది క్రికెట్‌ని వదిలి కుస్తీ క్రీడాకారుడిగా ఎందుకు మారాల్సి వచ్చింది? ఈ కథలో అచ్చియమ్మ (జాన్వీ కపూర్) ఎవరు? తన గ్రామం కోసం పెద్ది ఏం చేశాడు? అన్నదే సినిమా కథ.



# డ్రీమ్ థియేటర్‌కు వెల్కమ్

"అమ్మా.. ఇతను ఎవరు?" అంటూ ఓ పిల్లాడు తన తల్లిని అడుగుతున్నాడు. 'ఒక కథకు ఏం అవసరం.. కచ్చితంగా అందులో ఒక కథానాయకుడు ఉండాలి కదా!.. ఈయనే ఆ హీరో' అని సమాధానమిచ్చింది తల్లి. ఇంతకీ ఆ హీరో కథేంటి అనేది తెలుసుకోవాలంటే '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ సినిమా చూడాల్సిందే. కన్నడ హీరో శివరాజ్‌కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రమిది. ప్రియాంక మోహన్ కథానాయిక. 'సప్తసాగరాలు దాటి' ఫేమ్ హేమంత్ ఎం రావు తెరకెక్కిస్తున్నారు. తాజాగా చిత్ర టీజర్‌ను ఇన్‌స్టా వేదికగా పంచుకుంది ప్రియాంక. "ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ ప్రపంచానికి స్వాగతం" అనే వ్యాఖ్యను జోడించింది. 1970 నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నట్టు తెలుస్తోంది. డాలీ ధనుంజయ కీలక పాత్ర పోషిస్తున్న చిత్రాన్ని వైశాఖ్ గౌడ నిర్మిస్తున్నారు.

# జాంబికి జోడీ శనయా

'హను-మాన్', 'మిరాయ్' చిత్ర విజయాలతో జోరుమీదున్నాడు యువ హీరో తేజ సజ్జా. ప్రస్తుతం 'జాంబిరెడ్డి-2' కోసం రంగంలోకి దిగిన సంగతి తెలిసిందే. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాని సుపర్ణ్ వర్మ తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ప్రాజెక్టుకు సంబంధించి ఆసక్తికర విషయం తెలిసింది. ఇందులో తేజకు జోడీగా బాలీవుడ్ భామ శనయా కపూర్ నటిస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే ఆమె సెట్లోకి అడుగు పెట్టిందని.. ప్రస్తుతం తేజ -శనయాలపై కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారని తెలిసింది. సినిమాకి దర్శకుడు ప్రశాంత్ వర్మ కథ అందిస్తుండగా.. ఎస్‌జే సూర్య ముఖ్య పాత్ర పోషిస్తున్నట్టు తెలుస్తోంది. తేజ ప్రస్తుతం పీపుల్ మీడియా సంస్థలోనే 'మిరాయ్-2' సినిమాని చేస్తున్నారు. ఈ రెండు చిత్రాలు వచ్చే ఏడాది తెరపైకి వచ్చే అవకాశముంది.



# సెన్సార్‌లో చిక్కుకున్న మాతృభూమి

బాలీవుడ్ అగ్ర నటుడు సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'మాతృభూమి'. ప్రకటించిన నాటినుంచే వార్తల్లో నిలిచిన సినిమా మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఆగస్టులో దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్రబృందం భావించగా.. ఇప్పుడు కొత్త సమస్య ఎదురైంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డ్ క్లియరెన్స్ సర్టిఫికెట్‌ను ప్రస్తుతానికి హోల్డ్‌లో పెట్టినట్టు సమాచారం. ఈ ఏడాది ఏప్రిల్లోనే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన 'మాతృభూమి' కొన్ని కారణాలవల్ల వాయిదా పడింది. తాజాగా సెన్సార్ బోర్డునుంచి ఎదురైన ఈ అడ్డంకితో సినిమా విడుదల మరింత ఆలస్యమయ్యేలా కనిపిస్తోంది. ఇందులో 'చైనా' అనే పదాన్ని ఉపయోగించవద్దని గతంలో బోర్డు సూచించడంతో కొన్ని సీన్లను రీషూట్ చేసినట్టు కూడా వార్తలు వచ్చాయి. రీషూట్ తర్వాత కూడా సర్టిఫికెట్‌ను హోల్డ్‌లో పెట్టడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఇప్పటి వరకూ చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రాలేదు. తాజా పరిణామాల నేపథ్యంలో త్వరలోనే మేకర్స్ కొత్త విడుదల తేదీని ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

భారత్-చైనా మధ్య 2020లో జరిగిన గల్వాన్ ఘర్షణల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించిన సంగతి తెలిసిందే. తొలుత దీనికి 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' అని టైటిల్ ఖరారు చేశారు. తర్వాత దాన్ని 'మాతృభూమి'గా మారుస్తున్నట్టు చిత్రబృందం ప్రకటించింది. మరోవైపు, భారత రక్షణ మంత్రిత్వశాఖ సూచనల మేరకు దర్శకుడు అపూర్వ లఖియా ఈ ప్రాజెక్టులో భారీస్థాయిలో మార్పులు చేసినట్టు గతంలో వార్తలు వచ్చాయి. అందులో భాగంగానే దాదాపు 40శాతం సినిమాను రీషూట్ చేశారు. సినిమా కథలో కొన్ని కల్పిత అంశాలను, రొమాంటిక్ సీన్లను, బ్యాగ్రౌండ్ స్టోరీని అదనంగా జోడించి కొత్త వెర్షన్‌ను సిద్ధం చేశారు.

